

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

## 'నేల లేని దేశం' పుస్తకావిష్కరణ

హనుమకొండచౌరస్తా, నవంబర్ 19: 'నేల లేని దేశం' కవిత్వ పుస్తకావిష్కరణ, కవి సమ్మేళనాన్ని ఆదివారం తెలంగాణ రచయితల వేదిక(తెరవే) ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని రాగన్నదర్వాజ వద్ద ఎస్టీయూ సమావేశ మందిరంలో నిర్వహించారు. తెరవే జిల్లా అధ్యక్షుడు సాదు మహేందర్ సభాధ్యక్షత వహించగా, పుస్తక ఆవిష్కర్త ముఖ్య అతిథిగా కవి, ప్రపంచ శాంతి సంఘం వ్యవస్థాపకుడు మహ్మద్ సిరాజుద్దీన్, గౌరవ అతిథులుగా పల్లేరు వీరస్వామి, శ్రీరంగ స్వామి, జిలుకర శ్రీనివాస్, కోడెం కుమార స్వామి, నల్లెల్ల రాజయ్య పాల్గొని పాలస్తీనా సంఘీభావ సందేశాలిచ్చారు. కార్యక్రమంలో పాలకుమార స్వామి, రాజు దేవర, నిధి బ్రహ్మచారి, పిట్ట సాంబయ్య, చిలువేరు అశోక్, అమృతరాజ్, బండారి సుజాత, సీపీఐ రాజమౌళి, పోరిక ఉదయ్‌సింగ్, రంజిత్, దుర్గాప్రసాద్, దేవదాస్, గుల్షన్ వహీద్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**REAL ESTATE**

★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**CHANGE OF NAME**

★ I, LAXMI MADIREDDY, R/o. H No. 6-3-131, BRAHMIN WADA, HANUMAKONDA-506001,T.S. Changed My Name As LAKSHMI MADIREDDY W/o. SAMMIREDDY MADIREDDY
NT-313016

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- ఆ పార్టీ అధికారంలో వస్తే కరెంట్ ఖతమే..
- అభివృద్ధి, సంక్షేమం ఆగొద్దంటే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, నవంబర్19 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఆగొద్దంటే బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నాడు. ఆదివారం ఆయన ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం, లక్ష్మీపురం, పెద్దతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. రైతులపై ప్రేమలేని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటూ హేళనగా మాట్లాడుతున్నాడని, ఈ ఎన్నికల్లో అతడి అహంకారం దించాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ బావులకు 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్నాడని, అలావాడితే ట్రాన్స్‌ఫార్మర్‌లపై లోడ్‌పడి మోటర్లు కాలిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. రైతులు ఏ మోటర్లు వాడుతారో తెలియని రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే రైతులకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంట్ ఖతమేనని, కర్ణాటక గతే మనకూ పడుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఎకరానికి ఏడాదికి రూ.10వేలు ఇస్తున్నారని, మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరాకు రూ.16వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ధరణిని రద్దు చేస్తే, రైతుబంధు, రైతు బీమా, పంటరుణ మాఫీ, ధాన్యం అమ్మకానికి సంబంధించిన డబ్బులను అన్నదాతలకు ఎలా అందిస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గుండ వెంకన్న, దీకొండ వెంకన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్‌యాదవ్, సర్పంచ్‌లు చీకటి ప్రవీణ్, రాజూనాయక్, నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, రాయిలి ఉప్పలయ్య, గ్రామ అధ్యక్షుడు మహేశ్, ప్రధాన కార్యదర్శి ఆదిచందు, మాజీ సర్పంచ్ భిక్షం, పల్లె రాము, చంద్రమౌళిగౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌కు 'ప్రగతి ప్రదాత'

- నేడు ప్రజా ఆశీర్వాద సభకు రానున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్
- శివారెడ్డిపల్లి శివారులో భారీ బహిరంగ సభ
- నియోజకవర్గం నలుమూల నుంచి లక్ష మంది తరలివచ్చే అవకాశం



శివారెడ్డిపలిలో హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

జనగామ, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు రానున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. అధినేత సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించి భారీగా జన సమీకరణకు దిశానిర్దేశం చేశాయి. రాఘవపూర్-నష్కల్ శివారులోని మైదానంలో జరిగే భారీ ఎన్నికల బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. వేదిక, సభా ప్రాంగణం, కుర్చీలు, లైటింగ్, షామియానాలు వంటి ఏర్పాట్లతో ముస్తాబైంది. సోమవారం కేసీఆర్ రాకను పురస్కరించుకొని సభా పరిసరాలు సర్వాంగ సుందరంగా, గులాబీమయంగా మారింది. బహిరంగ సభా ప్రాంగణం, వేదిక వద్ద ఎలాంటి లోటు రాకుండా అన్నీ సిద్ధం చేశారు. వేదిక నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటు, గ్రౌండ్ చదును, లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేసీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో నేరుగా 12.30 గంటలకు సభా స్థలికి చేరుకొని ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతారు. ఎన్నికల ప్రచారం దగ్గర పడుతున్న తరుణంలో జరిగే సభ రాజకీయ ప్రాధాన్యం నెలకొనే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, సీఎం కేసీఆర్ రాక సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**చరిత్రలో నిలిచిపోయేలా బహిరంగ సభ..**

రాఘవపూర్-నష్కల్ గ్రామాల శివారులోని 50 ఎకరాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ చరిత్రలో నిలిచిపోయేలా సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జర్మనీ స్ట్రక్షర్ షామియానాలు, వేలాది మంది కూర్చునేందుకు వీలుగా కుర్చీలు, లక్షలాది మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు, అంబులెన్స్‌లు, వైద్య బృందాలు, వాహన పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు చేశారు. హెలిప్యాడ్ నుంచి సభా స్థలికి 5 నిమిషాల్లో చేరుకొని తిరిగి వెళ్లిపోయేలా హెలిప్యాడ్ నిర్మించారు. లక్ష మందికి పైగా సామర్థ్యం ఉన్న గ్రౌండ్‌లో బారికేడ్లు, షామియానాలు, టెంట్లు, మంచి నీటి వసతి కల్పిస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ పాల్గొనే సభా వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి పరిశీలించారు. బందోబస్తు సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు, వీవీఐపీ, వీఐపీల వాహన పార్కింగ్ వంటి అంశాలపై జిల్లా పోలీసు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**ప్రజా ఆశీర్వాద సభకు లక్ష మంది**

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని శివారెడ్డిపల్లి వద్ద నేడు సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా లక్షమంది తరలి వస్తారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బహిరంగ సభ ఏర్పాట్లు, హెలిపాడ్ స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆయన పలు సూచనలిచ్చారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను చూసేందుకు, వారి ప్రసంగాన్ని వినేందుకు పార్టీ శ్రేణులతోపాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారని వివరించారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రతి గ్రామంలో జరిగిన ప్రగతి కళ్లముందు కనిపిస్తున్నదన్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ఈ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసి, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుని అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ప్రణాళికతో ఉన్నానని ఆయన అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కడియం శ్రీహరి ప్రజలను కోరారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రజలు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు సభాస్థలికి చేరుకోవాలని కోరారు.

**పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలు నిలపాలి : ఏసీపీ**

సీఎం కేసీఆర్ సభకు వచ్చే వాహనదారులు తమ వాహనాలను పార్కింగ్ స్థలాల్లోనే నిలుపాలని మధ్యం సేవించి వాహనాలను నడుపొద్దని ఏసీపీ శ్రీనివాస్ రావు కోరారు. బహిరంగ సభ సజావుగా సాగేందుకు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆరుగురు డీఎస్పీలు, సుమారు 500 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని ఆయన తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ దుర్మరణం

ఖానాపురం, నవంబర్ 19 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని అశోక్‌నగర్‌లో శనివారం రాత్రి జరిగింది. ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింత రంజిత్(26) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. శనివారం ట్రాక్టర్‌లో మట్టి తరలిస్తుండగా పగిడిద్దుల బుర్ర సమీపంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి సంగెం కాల్వలో పడింది. రంజిత్ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.